చెప్తాను. చెప్పమంటున్నారా! వినండి,
ఏం చెప్పను! ఏం చెప్పను!

వొద్దు వొద్దు! మహాప్రభో ఈ శిక్ష శత్రువుకి కూడా వొద్దు!

ఏదో అనుకుంటాం. అంతా మన చేతిలో ఉన్నట్టు! మన చేతిలో ఏమీ లేదు. అంతా వాడి చిద్విలాసం.

అంతా ఏమనుకున్నారు? సరిసరి వీడి పని సరి! నువ్వేమనుకున్నావు? వాడు? వాడు? వాడేమనుకున్నాడు? సరి. సరే అనుకున్నారు!

ఉరితాడు పీక మొయ్యా బిగించారు. బిగిసిపోతూ ఉరి! ఉరిశిక్షకాని ఉరిశిక్ష. బతికి ఉండాలి. క్షణక్షణం ఉరితాడు బిగిస్తూ చంపుతూ ఉండాలి.

వాడు చక్రం అడ్డంవేసి ఉరితాడుని ముక్కముక్కలు చెయ్యకపోతే? వొద్దు శత్రువుకి కూడా ఈ శిక్ష వొద్దు.

మూడు సంవత్సరాలు! భగవంతుడే పరీక్షలో పెట్టాడు. అబ్బబ్బ! అంత పరీక్షా? నిలబడతాడా లేదా? నిలబడ్డాను! పరీక్షకి తట్టుకున్నాను.

భగవంతుడే మన పక్షం ఉన్నప్పుడు కౌరవ అక్షౌహిణీలు మననేం చేస్తాయి?

నువ్వు తప్ప ఇంక శరణులేదు సుమా అన్నాను. పట్టుకున్నాను

ప్రతిక్షణం భగవాన్ భగవాన్ ఆర్తఘోష పెడుతూనే ఉంది. ఎదురుగా కనబడుతూనే ఉన్నాయి ఏడు కొండలవాడి వజ్రహస్తాలు, వరదా! తండ్రీ ఏదీ నీ వరం? అభయం! ఇంక భయంలేదు. ఉంది ఉంది తండ్రీ నీ అభయ హస్తం! నీ వజ్ర హస్తం!

భగవాన్! నీ చక్రముండగా ఏ మకరం పట్టుకోగలదు?

కనబడుతూనే ఉన్నాయి, మూడేళ్లూ అనుక్షణం కనబడుతూనే ఉన్నాయి. ఏడు కొండలవాడి వజ్ర హస్తాలు! ఒకటి అభయం చెపుతున్నది. ఒకటి వరం ఇస్తున్నది.

తెలుస్తూనే ఉంది. ఇది భగవంతుడు చేస్తున్న పరీక్ష. వేరొకటి కాదు.

నేనేం నేరం చేశాను? నే చేసిన ఏ పనీ నేరం కాదు. నేనేమైతే ఎవడు చెయ్యడు? నా పదవిలో ఉన్నవాడెవడు చెయ్యలేదు? నా దృష్టిలో అంతా చేస్తున్నారు. చట్టాలు అలాగా తగలేసుకున్నారు!

అక్కన్న మాదన్న లేంచేశారు? గోలుకొండ నవాబుగారి రాజ్యంలో చెన్నపట్నం ఇంగ్లీషు వాడికిప్పించలేదా? అక్కన్న మాదన్నలకి కొన్ని లక్షలు ఇంగ్లీషువాడు నజరానా ఇవ్వలేదా? నజరానా అంటే ఏమిటి? లంచమంటె ఏమిటి?

పదవిలో ఉన్నవాడి కాళ్ళు పట్టుకుంటారు. ఉపకారం కోరుతారు. చేయించుకుంటారు. చేతిలో పెడతారు. తప్పా? చెప్పండి. అధికారం లేనివాడు ఏం చెయ్యగలడు! పిచ్చోళ్ళు! అధికారం ఉంది. ఒచ్చి పడతారు! నువ్వు భగవంతుడివి అంటారు. అధికారి భగవంతుని అంశకలవాడు. రాజు? నా విష్ణుః పృథివీ పతిః!

చట్టం ప్రజలకోసం. ప్రజల్ని అదుపులో ఉంచటానికి చట్టం. రాజుకోసమా చట్టం? రాజు చేసిన చట్టాలు ఏనాడైనా రాజుకి వర్తించాయా? వర్తిస్తాయా?

ఈనాడు. రాజస్థానంలో ప్రజాస్వామ్యం ఉంది. ప్రభుత్వాన్ని నడుపుతున్న వర్గం ఉంది, చట్టం ప్రజలకోసం ప్రభుత్వ వర్గం కోసం కాదు.

వింటున్నారా? ఇవి ఉన్నతమైన రాజకీయ విషయాలు. అంతర్గతమైన మహారహస్యాలు.

మోపు చేసేరాడు! నామీద కొచ్చింది. అక్రమంగా డబ్బు పుచ్చుకుంటున్నానట! చేసుకున్నానట! రుజువు చేస్తాడట!

సస్పెన్షన్! ఉద్యోగంనుంచి సస్పెన్షన్ ఉత్తర్వు జారీ అయింది ఐదేళ్లలో పెన్షన్ పుచ్చుకోవలసిన వాడికి సస్పెన్షన్!

నేరం రుజువైతే ఏం జరిగేది?



# వజ్రహస్తం

చాగంటి సోమయాజులు

ఉద్యోగం నుంచి బర్తరఫ్! అంతే అయితేనా పూతికతో సమానం. కాదే! జైలు శిక్ష పడుతుంది.

జైలుశిక్షే పడితే బతకడం బతకడమా? చెప్పండి?

ఉప్పులో పడ్డ మరుక్షణం చుట్టూ అంతా శత్రువులే! ఒక్కడు మాటలాడు! ఒక్కడు కనబడ్డు! ఇంటికి వెళ్ళి దేముడు పటుకెదురుగా నిలబడి చేతులు జోడించి "ఏడుకొండలవాడా! వెంకటరమణా! రక్షించు రక్షించు! శరణు తండ్రీ శరణు శరణు!"

శరణుజొచ్చాను. కళ్ళమ్మడి నీళ్లు కారిపోతున్నాయి. వొళ్లు గడగడలాడిపోతున్నాది. శివ జ్వరంతో కడుపు పట్టుకుంది.

నా పెళ్ళాం లెంపలు వాయించుకొంది.

"కాపాడు తండ్రీ కాపాడు! నా భర్త పొరపాట్లు క్షమించు. ఆయన పైకి ఏం చెప్పినా మీ దాసానుదాసుడు. రక్షించు రక్షించు. మహాప్రభో నువ్వుతప్ప మాకెవరూ లేరు. నీ కొండకొస్తాము. పిల్లలందరితో వస్తాము. ఏడుకొండలూ ఎక్కివస్తాము. నా వొంటిమీద నగలన్నీ నిలువుదోపు ఇస్తాను. ఇప్పుడే నీకుముడుపు కడతాను. మహాప్రభో! మహాప్రభో" అని ఏడుస్తూ అది ముక్కుపుడక లగాయితు నగలన్నీ తీసేసింది. పుస్తెలు తీసేసి పసుపు కొమ్ములు కట్టుకుంది. నగలన్నీ మూటకట్టి ముడుపు కట్టింది.

ఇదంతా ఏమిటంటారు? భగవంతుడు నన్ను చేస్తున్న పరీక్ష. ఏమీ సందేహం లేదు

బ్రాహ్మణెప్పుడైనా పిలిచానా? నాచుట్టు పక్కలకి రానిచ్చానా? పూజా పునస్కారాలు చేయించానా? ఎన్ని అపభ్రంశం మాట లన్నాను. ఎన్నితిట్లు తిట్టేను!

నేనేనా? వాణ్ణేనా నేను? నేను ఉన్నానుమనూ అన్నాడు భగవంతుడు. నీ పోత్రం నా దగ్గర కాదన్నాడు. దాసోహం కమ్మన్నాడు. "దాసోహం దాసోహం!" అన్నాను.

జ్వరం మహాజ్వరం శివజ్వరం! క్షణం ఒక యుగం, రోజు ఘనీభవించి శిలకట్టుకు పోతున్నాది. శిలాభారంతో తల వ్రయ్యలై పోతున్నాది. ఏమిటి సాధనం?

సద్బ్రాహ్మణులని పిలిచి గ్రహ పూజలు, గ్రహశాంతులు, గ్రహజపాలు చేయించాను. శివాలయంలో ప్రతి సోమవారం వంద కొబ్బరికాయలు కొట్టిస్తూ రుద్రాభిషేకాలు చేయించాను.

ఉదయం స్నానంచేసి. వచ్చి మంచి నీళ్లు ముట్టుకోకుండా, పట్టుపంచ కట్టుకుని పీటమీద కూర్చుని, రామాయణంతిసి సుందరకాండ పారాయణం రోజూ వేశాను. నిత్యం!

మహత్తు ఉందన్నారు మహత్తు ఉంది!

మూడేళ్ళు ఎలాగా గడిచాయి.? నిముషం నిముషం చొప్పున మూడేళ్ళు గడిచాయి. నిముషమంటే మాటలా? ప్రతి నిముషం అరవై బ్రహ్మ చెముడు ముళ్ళ గుబురు! ఎలాగ్గా గడిచాయి?

ఏడు కొండలవాడి వరద హస్తం ఎదురుగా ఉంది. ఏడుకొండలవాడి అభయ హస్తం ఎదురుగుండా ఉంది. ఏడు కొండలవాడి వజ్రహస్తాలు కాపాడుతూ కనబడుతూనే ఉన్నాయి.

నాతో అయిందా? నా స్నేహితుకిమీది కొచ్చింది. చిత్రం! శ్రీమన్నారాయణ మీది కొచ్చింది!

చెప్పండి మీరంతా చెప్పండి. శ్రీమన్నారాయణ ఎవడు? మామ్మూలు వాడా? సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు. ప్రజలని ఆపదలలో ఆదుకునేవాడు. ప్రజల మధ్య పని చేస్తున్న వాడు. ప్రజల నోట్లో నాలిక లాంటివాడు. మహా మేధావి. రాజకీయాల్లో ఆరితేరినవాడు, ఊరికి ఉపకారి! తాలూకాకి ఉపకారి! జిల్లాకి ఉపకారి! రాష్ట్రానికి ఉపకారి!

ఔనంటారా?

పెరిగిపోతున్నాడు శ్రీమన్నారాయణ. విష్ణు అంశతో పెరిగి పోతున్నాడు. మొహంలో రాజ వర్చస్సు కనబడిపోతున్నాది రాష్ట్రస్థాయికి వచ్చేశాడు. దేశం మొత్తం మీద వినబడుతున్నాడు. అన్ని హంగులూ ఉన్నవాడు. మంత్రికావలసిన వాడు. ముఖ్య మంత్రి కావలసినవాడు! ప్రధాని కాదగ్గ వాడు!

మీకేం తెలుసు? నాకు తెలుసు! చిన్ననాటి నుంచి నా స్నేహితుడు. ఏమి ఘోర కలి వాణ్ణి ఇరికించేరు! ఖూనీ కేసులో, ఖూనీ చేయించాట! పక్కలో బల్లెంలాగ ఉన్న రాజకీయ శత్రువుని - నక్సలైట్ల మీదికి నెట్టుకు పోతుందని - ఖూనీ చేయించాట!

తాను చెయ్యలేదు. ఔనా? చేయించాట. శత్రువుని సంహరించమనే చాణక్య నీతి! రాజరికంలో అడ్డంగా ఉన్న వాణ్ణి అడ్డంగా నరికెయ్యడమే న్యాయం.

ఔనంటారా? కాదంటారా? వెనక నుంచి వెన్నుపోటు పొడవడానికి పొంచున్న శత్రువుని పిట్టని కొట్టినట్టు కొట్టొద్దా?

కొట్టేడా? కొట్టించాట! చూసిన వాడు లేడు! టటట! అంతా టటట! తెలిసిన వాడులేడు!

నా తల వెయ్యి చెక్కలై నే చస్తున్నాను శ్రీమన్నారాయణ కేసుతో నా నడుం జారిపోయింది.

ఈ శిక్ష శత్రువుకివాడు. భగవంతుడే మా యిద్దర్ని పరీక్షలో పెట్టేడు. పరీక్షకి తట్టుకుంటామా లేదా పరిక్షిస్తున్నాడు.

నట్టేట్లో పడిపోయాము. నడి సముద్రానికి కొట్టుకుపోతున్నాము.

కళ్ళుమూసుకున్నా కళ్లుతెరిచినా అభయ హస్తం కనబడుతున్నాది. వరదహస్తం కనబడుతున్నాది. వజ్రహస్తాలు కనబడుతున్నాయి.

తీర్పు వొచ్చేసింది. మీరంతా ఆనందం పట్టలేకపోయారు. నా నేరాలు రుజువు కాలేదు! నే నేనేరం చెయ్యలేదు! భగవంతుని విలాసం ఏడుకొండలవాడి చక్రప్రయోగం! చక్రినక్రం!

వెంటనే ఆ వెంటనే. ఉన్న రైలుకి ప్రయాణం కట్టేశాం. ఏడుకొండలవాడి సన్నిధికి.

కీళ్ళ నొప్పులతో నా పెళ్ళాం మెట్లెక్కపోయింది. ఇచ్చేశాడు భగవంతుడు దానికి ఏనుగంత శక్తి. పిల్లలు చంగుచంగుమని కోతుల్లాగ గెంతుకుపోయారు.

నన్ను పరీక్షలో పెట్టేడా భగవంతుడు. నవనాళ్లూ తోడుకుపోతూ శరీర భారం మొయ్యలేక మెట్టుమెట్టు. ఏడుకొండల వాడి స్మరణ చేస్తూ ఎగబడ్డాను.

నా శక్తికి మించిపోయి కొండలు కనబడుతున్నాయి. తండ్రీ నన్నెలాగ తీసకెళతావూ నీచరణ సన్నిధికి, అని వాడి మీదే భారంవేసి ఎగబడగా ఎగబడగా గాలిగోపురం చేరుకున్నాను. నడవగా నడవగా మోకాలి పర్వతం చేరుకున్నాను.

చూడండి. బాధగ ఉంటే ఏడు కొండల వాడా గోవిందా గోవింద అంటూ నామస్మరణ అన్నివైపుల నుంచి. మీదనుంచి


దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం



వరిబీజం (బుడ్డ) హెర్నియా. మూత్రవ్యాధులు అచ్చటి నరములంటపీ నతచే అంగము చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, ఇక్కనష్టము, నపుంసకత్వము ఆపరేషన్ లేకుండా చేయబడును. న్యాయముగారండి

శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ దేవర
టి. బి. రోడ్. ఫోన్: 551. తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాస్-17.

SUVARNA

# గడియారం

జీవితమనే గడియారంలో
ఆశయాల అందమైన డయల్ మీద
ఆదాయాల అంకెలు

కదిలితే పాదాలుకందే
"క్యాపిటలిస్టు" చిన్నముల్లు!
ముందు నుయ్యి, వెనక గొయ్యి
తూచితూచి అడుగేస్తున్నది
"మధ్య తరగతి" పెద్దముల్లు!
అటు ఆకాశానికి అందక
ఇటు భూమికి చెందక
అటూ యిటూ ఊగుతున్నది
పాపం "నిరుపేద" పెండ్యులమ్!
ఏలిక యెక్కడో 'కీ' పారేసు
కున్నాడు
మేలుకోవాలి మనం!!
గడియారం ఆగిపోకముందే
తెలెరిగి 'కీ' యివ్వడం
నేర్చుకోవాలి జనం!!!

—బి. శ్రీరామ్‌రెడ్డి

---

కిందనుంచి వొస్తూవుంటే నాకు తెలియకుండా శరీరాన్ని మోసుకుపోయాను.

మోచేతులతో మోకాళ్ళతో పాగుతూ ఎగబడుతూ మోకాలి పర్వతం ఎక్కాను. ఎక్కిపోయాను, కొండెక్కిపోయాను "భగవాన్ నీ సన్నిధానానికి వచ్చాను. ఏడుకొండలవాడా గోవిందా గోవిందా!" నామస్మరణ చేసుకున్నాను.

"కాటేజీ పుచ్చుకున్నాను. అందరం స్నానాలు చేసి కళ్యాణకట్టకి పోయాం. నేనూ, నా పెళ్ళాం. పిల్లలంతా కేశ సమర్పణ చేసుకున్నాం.

అణగిపోయింది నా పొగరం. అణగిపోయింది నా అహం. ప్రాయశ్చిత్తమైపోయింది. నా పెళ్ళాం నిలువుదోపు అర్పించుకుంది.

"నువ్విచ్చిందే తండ్రీ. నాదేంకాదు. ఇది నీకే ఇస్తున్నాను మహాప్రభో" అని కళ్ళనీళ్ళు పెట్టుకుంది మహదానందంతో!

ఏడుకొండలవాడికి, కళ్యాణం చేయించి దర్శనం చేసుకుని ప్రసాదం తిని కాటేజీకొచ్చాము.

నన్ను బాధ పెడుతున్నది శ్రీమన్నారాయణ కేసు ఏమైంది? భగవాన్ వాణ్ణి రక్షించు. నన్నుకాదు. నేనుకాదు, వాడు. రక్షించ దగ్గవాడు. ముఖ్యమంత్రి కాదగ్గవాడు. ప్రధాని కాదగ్గవాడు. కుట్రలో ఇరుక్కున్నాడు. ఖూనీ కేసులో! ఖూనీ చేయించాడట! రక్షించు తండ్రీ రక్షించు.

వాడికోసం నా ప్రాణం తహతహలాడిపోతున్నాది.

చూశారా? వింటున్నారా? నాకు భగవంతుడు కనబడుతున్నాడు. మీకో? మీకు కనబడుతున్నాడా?

చూశారా? మీవాళ్ళగుర్తొస్తున్నాడు! భక్తితో వుంది స్వామిశక్తి.

"కాటేజీ"కిపోయినా వేషం నేను వేసుకున్నాను, నా కోటు. నా ఫేంటు, నా హేటూ. నేనెవణ్ణో ఇప్పుడు చూడండి. ఫస్టుక్లాసు ఆఫీసర్ని. నేను నేనయాను! మూడేళ్ళ తరవాత ఏడుకొండలవాడు ఏడుకొండలు దాటించాడు. తన సన్నిధానంలో ఆఫీసరుగా ఏడుకొండలవాడి భృత్యుడిగా నిలబడమన్నాడు. కాటేజీ ఎదురుగా నిలబడ్డాను.

చిత్రం చూడండి!

ఎదురుగా కనబడుతున్న దృశ్యం ఏమిటి? ఎవరిది? ఎవరో మహానుభావుడు, మహాభక్తుడు. ఏదో అర్థించి నా కాటేజీకి